WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

1-2-2025





## సన్న బియ్యం నిల్వలను పరిశీలించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్

వైరా, జనవరి 31, మహా: వైరా గిడ్డంగుల సంస్థ గోడౌన్‌ను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నా గేశ్వరరావు పరిశీలిం చారు. గోడౌన్‌లో నిల్వ చేసిన బియ్యం గుణ నిలువలు పరిశీలించిన రాయల నాగేశ్వరరావు, మిల్లర్లు అంద´జేస్తున్న నాణ్యమైన ధాన్యాన్ని కార్డుదారులకు చేరువ చేయడంపై అధికారులతో సమీక్షించారు.

03




## కాంగ్రెస్‌తోనే మాదిగలకు ద్రోహం

- ఎస్సీ రిజర్వేషన్ అమలులో దొంగాట
- మాదిగలకు న్యాయం చేసే వరకు పోరాటం
- ఖమ్మం జిల్లాలో మాదిగలకు అన్యాయం
- కెసిఆర్ పాలనలో దళితలకు ప్రాధాన్యం
- విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విమర్శ

03

ఖమ్మం, జనవరి 31,మహా: తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ మాదిగలకు అన్యాయం చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయమైన తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.



రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధనఖర్‌ను కలిసిన

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

- రాష్ట్రపతి ప్రసంగంతో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ఆరంభం
- రాజ్యసభ చైర్మన్‌ను కలిసిన పలువురు ఎంపీలు

ఖమ్మం, జనవరి 31, మహా: పార్లమెంటులో బడ్జెట్ సమావేశాల ప్రారంభ సందర్భంగా రాజ్యసభ సభ్యులు జగదీప్ ధనఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, కే.ఆర్. సురేష్ రెడ్డి, దీవకొండ దామోదర్ రావు, డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

06

# ఖమ్మం కమిషనరా.. మజాకా

## అభిలాష్ అగస్త్య దూకుడు

- నిబంధనలు పాటించకుంటే చర్యలే.. నలుగురిపై వేటు
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మూల్యం చెల్లించాల్సిందే

ఖమ్మం నగరపాలక సంస్థలో పనితీరు మెరుగుపరిచేందుకు కమిషనర్ కఠిన చర్యలు తీసుకున్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన కొంతమంది ఉద్యోగులను తొలగించడంతో పాటు, మరికొందరికి మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య వార్నింగ్ ఇచ్చారు. కొన్ని కీలక మార్పులు కూడా చేపట్టారు.

### డీబీ సెక్షన్‌పై ఆకస్మిక తనిఖీ

ఖమ్మం, మహా

కమిషనర్ డీబీ సెక్షన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తమ ఆదేశాలను పాటించకుండా వ్యవహరించడంతో, ఇకపై ఎవరికి బాధ్యత ఉందో తెలియజేసేలా స్టిక్కర్‌ను ఆ సెక్షన్ ముందు అతికించారు.



09

# జాతీయ స్థాయిలో మణుగూరు ఉపాధ్యాయుడి ప్రతిభ



**మణుగూరు:** మణుగూరులో రామానుజవరం ఉన్నత పాఠశాల బయాలజికల్ సైన్స్ ఉపాధ్యాయులు కోటేశ్వరరావు జాతీయ స్థాయిలో ఘనత వహించారు. మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వారు నిర్వహించిన జాతీయ స్థాయి సైబర్ సెక్యూరిటీ పోటీలలో ఆయన సైబర్ అవేర్నెస్ టేల్ విభాగంలో తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నారు. దేశవ్యాప్తంగా నిర్వహిం చిన సైబర్ ఇన్ఫర్మేషన్ ప్రోగ్రామ్ లో భాగంగా ఆయన ప్రతిభను చాటుకున్నారు. ఈ అవార్డును ఫిబ్రవరి 2025లో జాతీయ స్థాయి వేదికపై స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రథమ బహుమతి సాధించడం గర్వకారణమని మండల విద్యాశాఖ అధికారి జి. స్వర్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. నాగశ్రీ, ఎం. శ్రీలత, పి. యశోద, మండల ఉపాధ్యా యులు హర్షం వ్యక్తం చేశారు.కోటేశ్వరరావుకు విద్యారంగ ప్రముఖులు, సహచర ఉపాధ్యా యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.



# ఎమ్మెల్సీ పోరు..!

**ఎమ్మెల్సీ ఎన్నికల సమరానికి రంగం సిద్ధం**

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రేసులో బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి**

**ఖమ్మం, జనవరి 31, మహా:** తెలంగాణ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఈ ఎన్నికలపై కసరత్తు మొదలు పెట్టాయి. నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం కోసం పోటీ తీవ్రతరమవుతోంది. ఇప్పటికే బీజేపీ తన అభ్యర్థిని ఖరారు చేస్తూ ప్రచారానికి పదును పెడుతోంది. పులి సరోత్తం రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించడంతో ఉపాధ్యాయ వర్గాల్లో కొత్త చర్చ మొదలైంది. దీనికితోడు, కాంగ్రెస్ ఇంకా నిర్ణయం తీసుకోలేకపోతుండగా, బీఆర్ఎస్ పూర్తిగా మౌనంగా వ్యవహరిస్తోంది. తెలంగాణలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు సాధారణంగా ఇతర ఎన్నికల కంటే భిన్నంగా ఉంటాయి. ఉపాధ్యాయులు తమ హక్కుల సాధన కోసం ఎవరికి మద్దతు ఇవ్వాలి అనే విషయంలో స్పష్టమైన నిర్ణయాలు తీసుకుంటారు. ఈసారి మొత్తం 24,905 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారు. వారంతా ఎవరికి ఓటు వేయాలనే విషయంలో గత ఎన్నికల ఫలితాలను పరిశీలించి, తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకుంటారు. నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాలకు చెందిన 191 మండలాల పరిధిలో ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారు. ఈ మూడు జిల్లాల్లో ఉపాధ్యాయ సంఘాలు విస్తృతంగా ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్క అభ్యర్థి తనకు అనుకూలంగా వాతావరణాన్ని సృష్టించుకోవాలని చూస్తున్నారు. బీజేపీ ఉపాధ్యాయ వర్గాలను ఆకర్షించడానికి ముందుగా అభ్యర్థిని ప్రకటించింది. వరంగల్ జిల్లాకు చెందిన పులి సరోత్తం రెడ్డి, ఉపాధ్యాయ వర్గాల్లో ప్రత్యేక గుర్తింపు ఉన్న వ్యక్తి. 21 సంవత్సరాలకు పైగా స్కూల్ అసిస్టెంట్‌గా, 10 సంవత్సరాలకు పైగా ప్రధానోపాధ్యాయుడిగా పని చేశారు. ఉపాధ్యాయుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆయన, 2012 నుంచి 2019 వరకు ప్రాథమిక ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన ఉపాధ్యాయ జేఏసీ లో కీలక పాత్ర పోషించారు. ఉద్యమ సమయంలో ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం ముందు ఉంచి, వారి హక్కుల సాధన కోసం పని చేశారు. ఈ పోరాట స్ఫూర్తే ఆయనకు బీజేపీ టికెట్ దక్కేలా చేసింది. బీజేపీ ఈసారి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని గెలుచుకోవాలని ప్రణాళికలు వేసుకుంది. సాధారణంగా ఈ స్థానం స్వతంత్ర అభ్యర్థులు లేదా ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో గెలిచే వారికి దక్కుతుంది. కానీ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసే సరోత్తం రెడ్డి, స్వతంత్ర అభ్యర్థులకు గట్టి పోటీ ఇవ్వగలరు.

## కాంగ్రెస్ గందరగోళం - బీఆర్ఎస్ మౌనం

బీజేపీ ముందుగా తన అభ్యర్థిని ప్రకటించి ప్రచారాన్ని ముమ్మరం చేస్తుండగా, అధికార కాంగ్రెస్ మాత్రం ఎవరిని బరిలోకి దింపాలా? ఎవరికైనా మద్దతు ఇవ్వాలా? పోటీ చేయకుండా మౌనంగా ఉండాలా? అనే డైలమాలో ఉంది. అధికారంలో ఉన్న పార్టీగా ఉపాధ్యాయ వర్గాల్లో కాంగ్రెస్ తన ప్రభావాన్ని చూపాలని అనుకుంటోంది. కానీ ఇప్పటివరకు అభ్యర్థిని ప్రకటించలేదు. దీంతో బీఆర్ఎస్ వ్యూహం మరింత ఆసక్తికరంగా మారింది. గతంలో తెలంగాణ ఉద్యమ కాలంలో ఉపాధ్యాయ సంఘాలు, జేఏసీ మద్దతుతో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచారు. కానీ ఇప్పుడు మౌనం పాటిస్తున్న బీఆర్ఎస్, ఎన్నికల సమీపంలో తన వ్యూహాన్ని వెల్లడించవచ్చు. బీజేపీ తన అభ్యర్థిని ప్రకటించగా, కాంగ్రెస్ ఇంకా క్లారిటీ ఇవ్వకపోవడంతో కాకతీయ యూనివర్సిటీ కేంద్రంగా ఉపాధ్యాయ సంఘాలు, సామాజిక వర్గాలు, విద్యా రంగంలోని అసోసియేషన్లు కీలక నిర్ణయం త్వరలో తీసుకోనున్నారు.

## ఎన్నికల సమీకరణాలు మారుతున్నాయా?

ఇప్పటి వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు సాధారణంగా స్వతంత్ర అభ్యర్థుల మధ్య పోటీగా ఉండేవి. కానీ ఈసారి బీజేపీ అధికారికంగా అభ్యర్థిని ప్రకటించడంతో గెలుపోటములపై కొత్త మథనాలు మొదలయ్యాయి. ఈ ప్రశ్నలన్నీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను మరింత హెూరాహెూరీగా మార్చబోతున్నాయి.ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ప్రధాన పార్టీలు ఈ ఎన్నికను కూడా ఛాలెంజ్గా తీసుకున్నాయి. కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులను ఖరారు చేస్తే ఫలితాలు ఎలా ఉంటాయో వేచి చూడాల్సి ఉంది.

# కాంగ్రెస్‌తోనే మాదిగలకు ద్రోహం

ఎస్సీ రిజర్వేషన్ అమలులో దొంగాట

మాదిగలకు న్యాయం చేసే వరకు పోరాటం

ఖమ్మం జిల్లాలో మాదిగలకు అన్యాయం

కెసిఆర్ పాలనలో దళితలకు ప్రాధాన్యం

మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విమర్శ

**ఖమ్మం, జనవరి 31,మహా:** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ మాదిగలకు అన్యాయం చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయమైన తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన తీర్పునిచ్చినప్పటికీ, దాన్ని అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం మొగ్గుచూపకపోవడం దారుణమని సండ్ర ఆరోపించారు. ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణపై చర్చలు జరిపి మాదిగలను మభ్యపెట్టిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చాక అసలు ఈ అంశాన్ని పట్టించుకోవడమే మానేసిందన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా మాదిగలకు అన్యాయం చేయడమే కాకుండా, కాంగ్రెస్ నేతలే వర్గీకరణ వ్యతిరేకంగా పోటీ సభలు నిర్వహించడం దారుణమన్నారు. పార్టీ పరంగా స్పందించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం మౌనం పాటించడం వర్గీకరణకు వ్యతిరేకంగా ఉన్నట్లేనా? అంటూ ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ఈ విధానాన్ని కొనసాగిస్తే దళిత వ్యతిరేక పార్టీగా ప్రజలు గుర్తించాల్సి వస్తుందన్నారు. ఖమ్మం జిల్లాలోని రెండు అసెంబ్లీ స్థానాలను మాదిగలకు కేటాయించకుండా కాంగ్రెస్ ద్రోహం చేసిందని సండ్ర ధ్వజమెత్తారు. అంతేకాకుండా, అసెంబ్లీ స్పీకర్ పదవిని కూడా మాదిగలకు ఇవ్వకపోవడం కాంగ్రెస్ ఎస్సీలను చిన్నచూపు చూస్తోందనే సందేశాన్ని ఇస్తోందన్నారు. డిప్యూటీ సీఎం పదవిని కూడా మాదిగలకు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం మాలలకు మాత్రమే అధిక ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. ఇదంతా చూస్తుంటే, మాదిగలు కాంగ్రెస్ ప్రభుత్వానికి



నిర్లక్ష్యపాత్రలుగా మారినట్టుగా అనిపిస్తోందన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దళితుల అభివృద్ధి కోసం అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారని, దళిత బంధు, ఎస్సీ కార్పొరేషన్ నిధులు, 1025 గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటుచేయడం ద్వారా ఎస్సీ వర్గాల అభివృద్ధికి కృషి చేశారని సండ్ర గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ దిశగా దళిత అభివృద్ధిపై ఏ మాత్రం శ్రద్ధ లేకుండా పోయిందని మండిపడ్డారు. కెసిఆర్ ఇచ్చిన దళిత బంధును నిర్వీర్యం చేసి, ఎస్సీ కార్పొరేషన్ నిధులను తక్కువ చేసి, ఎస్సీ-ఎస్టీ సబ్ ప్లాన్ అమలును నీరుగార్చిందన్నారు. కెసిఆర్ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించి దేశానికే ఆదర్శంగా నిలిచారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ విగ్రహానికి తాళాలు వేసిందని సండ్ర ధ్వజమెత్తారు. రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి దళితులకు గౌరవాన్ని కల్పించిన కేసీఆర్ పాలనను తెలంగాణ ప్రజలు గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు, డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ లైబ్రరీ చైర్మన్ ఖమర్, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, టౌన్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, శీలంశెట్టి వీరభద్రం, ఉద్యమకారులు బిచ్చల తిరుమల రావు, బొమ్మెర రామ్మూర్తి పాల్గొన్నారు.

### ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి

ఇందిరమ్మ ఇళ్లలో ఎస్సీ, ఎస్టీలకు అదనంగా లక్ష రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి ఇప్పటి వరకు అమలు చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని సండ్ర డిమాండ్ చేశారు. మాదిగలకు అన్యాయం జరిగితే నిష్కల్మషంగా పోరాడుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ తన వైఖరిని మార్చుకోకపోతే, భవిష్యత్‌లో దళిత వర్గాలంతా కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.



## ఉద్యోగ విరమణ అధికారులకు సన్మానం

**ఖమ్మం సిటి, జనవరి 31, మహా:** ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఘన సన్మానం జరిగింది. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో రిటైర్డ్ పోలీస్ అధికారులను సత్కరించారు. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో బాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖకు ఎనలేని సేవలందించిన అధికారుల కృషిని గుర్తించిన పోలీస్ కమిషనర్, వారిని ప్రత్యేకంగా అభినందించారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను సైతం ఈ సందర్భంగా ప్రశంసించారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, వైరా ఏసీపీ రహెమాన్, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ఐ కామరాజు, పోలీస్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, పంతులు పాల్గొన్నారు.

### ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు

డి. వెంకటేశ్వర్లు, సిహెచ్. లింగయ్య,ఎం.ఏ. రావుఫ్,కె.వి. కృష్ణ రావు,బి. మంగయ్య,జె. మురళి కృష్ణ,ఎం. బాబు, ఆర్. నాగేశ్వర్ రావు

## సన్న బియ్యం నిల్వలను పరిశీలించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్

**వైరా, జనవరి 31, మహా:** వైరా గిడ్డంగుల సంస్థ గోడౌన్‌ను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పరిశీలించారు. గోడౌన్‌లో నిల్వ చేసిన బియ్యం గుణనిలువలు పరిశీలించిన రాయల నాగేశ్వరరావు, మిల్లర్లు అందజేస్తున్న నాణ్యమైన ధాన్యాన్ని కార్డుదారులకు చేరువ చేయడంపై అధికారులతో సమీక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు సన్న బియ్యాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో వైరా గిడ్డంగుల సంస్థ గోడౌన్‌లో నిల్వ చేసిన సన్న బియ్యాన్ని రాయల నాగేశ్వరరావు పరిశీలించారు. తక్కువ ఆదాయ కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని ఆయన తెలిపారు. మిల్లర్ల నుంచి ప్రభుత్వ నిల్వల దాకా ధాన్యం నాణ్యతను నిర్ధారించేందుకు గిడ్డంగుల సంస్థ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో సమర్థవంతమైన నిల్వ ప్రణాళిక అవసరమని పేర్కొన్నారు. గిడ్డంగుల నిర్వహణలో పారదర్శకత, నాణ్యత ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.



## రోడ్డు ఆక్రమణలు తొలగింపు

**ఖమ్మం సిటి, జనవరి 31, మహా:** ఖమ్మం యూనివర్సిటీ పీజీ కాలేజ్ నుంచి బైపాస్ రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసిన దుకాణాలు, పండ్ల వ్యాపారాలు, తోపుడు బండ్లు, డబ్బా కొట్లు తొలగింపు చేపట్టారు. టౌన్ ప్లానింగ్ అధికారులు, డి.ఆర్.ఎస్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన ఈ చర్యలో రోడ్డు మధ్య ఏర్పాటు చేసిన అక్రమ దుకాణాలను తొలగించారు. రోడ్డు మీద దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతోందని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. రహదారులపై అక్రమ వ్యాపారాలను నిర్వహించవద్దని హెచ్చరించారు. ప్రజలు సహకరించి రహదారుల విస్తీర్ణాన్ని పరిరక్షించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రోడ్లను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు, ప్రజలకు అవాంతరాలు లేకుండా చూసేందుకు రెగ్యులర్‌గా తనిఖీలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.





## విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**వైరా , జనవరి 31 , మహా:** వైరా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవన అభివృద్ధి పనులు మండల అధ్యక్షుడు పి. సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి టీవీ కృష్ణయ్య సూరి ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కళ్యాణం కృష్ణయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న విశ్రాంత ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ భవన



అభివృద్ధి త్వరగా పూర్తి కావాలని ఆకాంక్షిస్తూ, విశ్రాంత ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు మాట్లాడుతూ, డీఆర్‌లు, నగదు రహిత వైద్యం, పీఆర్సీ వంటి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. భవన అభివృద్ధి నిమిత్తం విరాళంగా పి. సత్యనారాయణ ఒక లక్ష రూపాయలు, కొల్లి దుర్గ ఒక లక్ష రూపాయలు, అబ్బూరి రమణ 50 వేల రూపాయలు, వీసీ సత్యనారాయణ 40 వేల రూపాయలు అందజేశారు. మిగిలిన సభ్యులు తమ శక్తి మేరకు విరాళాలు ప్రకటించారు.

# బోనకల్ ట్రాక్టర్ ప్రమాద బాధితులను పరామర్శించిన బీఆర్ఎస్ నేతలు

**ఎక్స్‌గ్రేషియాగా 20 లక్షలు, గాయపడ్డ వారికి 10 లక్షల సహాయం అందించాలి**



**ఖమ్మం సిటి, జనవరి 31, మహా:** బోనకల్ మండలం సాగర్ కాల్వ సమీపంలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ బోల్తాపడి యార్లగడ్డ వరమ్మ అనే మహిళ మృతి చెందడం, పలువురు గాయపడటం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు తెలిపారు. మృతురాలి భౌతికకాయాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో సందర్శించిన వీరు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను ఆసుపత్రిలో కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. ఈ ఘటనపై స్పందించిన లింగాల కమల్ రాజు, మృతురాలి కుటుంబానికి రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేయాలని, గాయపడ్డ వారికి రూ. 10 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మృతురాలి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కూడా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాద ఘటనకు కారణమైన పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బోనకల్ ఘటనపై మంత్రి పొంగులేటి దిగ్భ్రాంతి



**ఖమ్మం సిటి, జనవరి 31, మహా:** బోనకల్ సమీపంలోని సాగర్ కెనాల్ వద్ద కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తాపడిన ఘటనపై తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఖమ్మం ప్రభుత్వాస్పత్రి వైద్యులను ఆదేశించారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వరమ్మ ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## బోనకల్ ట్రాక్టర్ ప్రమాదంపై స్పందించిన డిప్యూటీ సీఎం



**ఖమ్మం సిటి, జనవరి 31, మహా:** బోనకల్ మండలంలో జరిగిన ట్రాక్టర్ బోల్తా ప్రమాదంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో మృతి చెందిన యార్లగడ్డ వరమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన కూలీలతో ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు. ప్రమాద తీవ్రతను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్న భట్టి, గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు.

## రామదాసు వారసులు పట్టు వస్త్రాల అందజేత

**నేలకొండపల్లి, జనవరి 31 మహా :** ఈ నెల 1 నుంచి 3 వరకు నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరంలో జరిగే రామదాసు జయంతి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ఆయన పదో తరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు పట్టు వస్త్రాలను అందించారు. తొలుత రామదాసు ధ్యాన మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతీ ఏటా మాదిరిగానే ఈ జయంతి ఉత్సవాల కు పట్టు వస్త్రాలను అర్చకులు సౌమిత్రి రమేష్ కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, సామాజిక కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్. మహిళ మండలి అధ్యక్షురాలు గండికోట వెంకటలక్ష్మి, భక్తరామదాసు విద్వత్ కళా పీఠం ప్రతినిధులు సాధు రాధాకృష్ణమూర్తి, పెండ్యాల -గోపాలకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడీ అరికట్టాలి

**ప్రభుత్వ హాస్పిటల్స్ బలోపేతం చేయండి**

**పి వై ఎల్‌పిఓడబ్ల్యు నేతలు డిమాండ్**






**ఖమ్మం సిటీ, జనవరి 31, మహా:** ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయడంతో పాటు కార్పొరేట్ హాస్పిటల్లో దోపిడీని అరికట్టాలని కోరుతూ ఖమ్మం డీఎంహెచ్వో కార్యాలయం ఎదుట పి వై ఎల్‌పి ఓ డబ్ల్యు నేతలు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య సదుపాయాల మెరుగుదలతోనే కార్పొరేట్ ఆసుపత్రుల స్వేచ్ఛా రాజ్యాన్ని అరికట్టవచ్చని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. శిరోమణి, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.వి. రాకేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్య సంరక్షణను మెరుగుపరిచేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రైవేట్ హాస్పిటల్స్ లో టెస్టులు, మందులు, ఆపరేషన్ల పేరుతో వేలాది నుంచి లక్షల రూపాయల దోపిడీ జరుగుతోందని విమర్శించారు. డయాగ్నొస్టిక్ సెంటర్లు, మెడికల్ మాఫియాపై కఠిన నియంత్రణ అవసరమని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఫీజులను పరిమితిలోకి తెచ్చేందుకు ప్రభుత్వ హస్తక్షేపం తప్పనిసరని తెలిపారు. ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలంటే ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఖాళీగా ఉన్న వైద్య సిబ్బందిని భర్తీ చేయడం అత్యవసరమని నేతలు డిమాండ్ చేశారు. అన్ని రకాల మందులు, పరీక్షలు, స్కానింగ్లు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అందుబాటులోకి తెచ్చేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా ప్రధాన ప్రభుత్వ హాస్పిటల్స్ ను ఆధునిక వైద్య పరికరాలతో సమకూర్చి సూపర్ స్పెషాలిటీ స్థాయికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోకినపల్లి లలిత, ఆవుల మంగతాయి, పి వై ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి భరత్, పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు టీ. ఝాన్సీ, జిల్లా సహాయ కార్యదర్శి శోభ, పి వై ఎల్ %-% పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు లక్ష్మణ్, అరుణ్, సరోజిని, నరసమ్మ, ప్రమీల, చైతన్య, స్వాతి, అనిత, అలివేలు, రమేష్, వెంకటేష్, రామారావు, కనకరాజు, ప్రమోద్ పాల్గొన్నారు.

## బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవు

**నేలకొండపల్లి, జనవరి 31 మహా :** బాలలను పనిలో పెట్టుకుంటే తీవ్రమైన చర్యలు తప్పవని జిల్లా కార్మిక శాఖ అధికారి చల్లా వెంగమాంబ హెచ్చరించారు. మండల కేంద్రంలో శుక్రవారం వివిధ దుకాణాలు, హొటల్ లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఓ దుకాణంలో కార్మికుడు కు తక్కువ కూలీ ఇస్తున్నందుకు సదరు యాజమాని పై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... కార్మికులకు ప్రభుత్వం నిర్దేశించిన కనీస వేతనాలు అందించాలని సూచించారు. కార్మికులతో నిబంధనలకు లోబడి పని చేయించాలన్నారు. కనీస వేతనాల చట్టం ను ప్రతీ ఒక్కరూ అమలు చేయాల్సిందేనని పేర్కొన్నారు. ప్రతీ దుకాణం ఎదుట మా వద్ద బాల కార్మికులు లేరని బోర్డు ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. అలాంటి సంఘటనలు ఎక్కడైనా ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని సూచించారు. బాల కార్మిక రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.







## వైభవంగా జొన్నలగడ్డ రవికుమార్ కూతురు ఎంగేజ్మెంట్

**ఆశీర్వాదించిన మంత్రి తుమ్మల, దయాకర్ రెడ్డి**

**పాలేరు, జనవరి 31, మహా:** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మునిగేపల్లి గ్రామస్థులు జొన్నలగడ్డ రవికుమార్ కుమార్తె శ్రీజ-ప్రతాప్ ల ఎంగేజ్మెంట్ కార్యక్రమం మొగిలి పాపిరెడ్డి పంక్షన్ హాల్ లో శుక్రవారం అంగరంగవైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, కో-ఆపరేటివ్, చేనేత, టెక్స్టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా నాయకులు సాదు రమేష్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి, నేలకొండపల్లి, ముద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్లు వెన్నుపూసల సీతారాములు, హరినాథ్ బాబు, వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరైయ్యారు.

మహా పత్రిక



# క్షణం..క్షణం.. భయం..భయం

## పోచారం-కిష్టాపురం రోడ్డులో పొంచి ఉన్న ప్రమాదం

పాలేరు, జనవరి 31,మహా: కూసుమంచి నుండి పోచారం వెళ్లే రోడ్డు మార్గంలో ప్రయాణించే ప్రయాణికులకు క్షణం..క్షణం.. భయం..భయంగా ఉన్నట్లుంది.. నిత్యం రద్దీగా ఉండే పోచారం-కిష్టాపురం రోడ్డులో పోచారం గ్రానైట్స్ వద్ద రోడ్డుకు అనుకుని పెద్ద బావి గుంత ప్రమాదకరంగా ఉంది. ఆ బావి గ్రానైట్ క్వారీ కావడంతో ఏదో ఒక సమయంలో ఆదమరిచి ఆటుగా ప్రయాణిస్తే ఇక అంతే సంగతి అన్నట్లుగా అక్కడ పరిస్థితి ఉంది. ఫలితంగా ఏదో ఒక రోజు ఘోర ప్రమాదం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఆ సమీపంలో అనేక ప్రమాదాలు జరిగాయి.గతంలో ఒక వాహనం ఆ బావిలో పడి ఇద్దరు చనిపోయారు. ఆ సమయంలో సంబంధిత అధికారులు తాత్కాలిక ఉపశమనం కలిగించే పనులు చేసి వదిలేశారు. అసలే ఆ రహదారికి ముప్పై మూడు మూలమడతల పోచారం అనే పేరు వచ్చింది. స్వయానా ఓ కలెక్టర్ ఈ పేరు పెట్టడం గమనర్హం. మూల మడతలు ఎక్కువగా ఉన్న గ్రామముగా జిల్లాలో రికార్డు ఉంది. అక్కడ క్వారీ యాజమాన్యం ఈ మలుపు కింద క్వారీలో రాయినీ త్రవి అమ్ముకుంది. ఈ మలుపు రోజు రోజుకు కుంగిపోతు ఉంది ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ఆటూ రోడ్డు భవనాలు శాఖ గాని, మైనింగ్ శాఖ గాని, రెవిన్యూ శాఖ గాని పట్టించుకోవడం లేదు అని పోచారం గ్రామంలో ప్రజలు విన్నవించుకుంటున్నారు. చేతులు కాలాకా ఆకులు పట్టుకునే దానికంటే ముందుగానే అధికారులు ఇప్పటికైన స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులకు తోడుగా ఉంటాం

## నేస్తం వెల్ఫేర్ సోసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు చిలకల నాగార్జున..

**పాలేరు, జనవరి 31:** కూసుమంచి మండలంలో కొత్తగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు నేస్తం వెల్ఫేర్ సోసైటీ కచ్చితంగా అండగా ఉంటుందని ఆ సోసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు చిలకల నాగార్జున భరోసానిచ్చారు. జూనియర్ కళాశాల విద్యార్థులకు సుమారు రూ.25,000ల విలువ కల్గిన క్రీడా సామాగ్రితోపాటు వాటర్ డిస్పెన్సర్, రిఫ్రిజిరేటర్ ను నేస్తం వెల్ఫేర్ సోసైటీ ఆధ్వర్యంలో వితరణ చేశారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ వీరభద్రరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో నాగార్జున మాట్లాడుతూ నేస్తం వెల్ఫేర్ సోసైటీ 2012సంవత్సరంలో ఏర్పాటు చేశామని, ఆ రోజు నుంచి ఈ రోజు వరకు వందల సేవా కార్యక్రమాలు చేశామని అన్నారు.. ముఖ్యంగా విద్యార్థుల కోసం ఎక్కువ సేవా కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఎన్నో ఏళ్ళ తరువాత కూసుమంచి మండలానికి కొత్తగా జూనియర్ కళాశాలను రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంజూరు చేసి, వెంటనే ప్రారంభించారని, దీంతో నిరుపేద విద్యార్థుల ఎన్నో ఏళ్ళ కల నెరవేరిందన్నారు. అందుకు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. అలాంటి కళాశాలలో మొదటి బ్యాచ్ గా చదువుకుంటున్న విద్యార్థులకు అండగా ఉండాలని నేస్తం వెల్ఫేర్ సోసైటీ భావించిందని, అందుకు విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపాల్ కోరిక మేరకు క్రీడా సామాగ్రితోపాటు వాటర్ డిస్పెన్సర్, రిఫ్రిజిరేటర్ ను అందిస్తున్నామని తెలిపారు. అలాగే కళాశాల టాఫర్ కు రూ.5016, నూరు శాతం హాజరు ఉన్నవారికి రూ.5016 అందిస్తామని హామినిచ్చారు. అలాగే విద్యార్థులకు, కళాశాలకు నిత్యం అందుబాటులో ఉంటూ మరిన్ని సేవ కార్యక్రమాలను చేసేందుకు ముందుకు వస్తామని, విద్యార్థులందరు కష్టపడి చదువుకోవాలని, మంచి ర్యాంకులు సాధించాలని కోరారు. నేస్తం వెల్ఫేర్ సోసైటీ సలహాదారులు, సీనియర్ జర్నలిస్ట్ పెండ్ర అంజయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ ఎంతో అవసరమని, ఆ క్రమశిక్షణ ఎంతో మీ భవిష్యత్ కు పునాది వేస్తుందన్నారు. ఇంటర్ మీడియట్ దశ మీ భవిష్యత్ ను నిర్ణయించే సమయం అని, ఈ సమయాన్ని వృదా చేయకుండా ఇష్టపడి చదవాలని కోరారు. ప్రిన్సిపాల్ వీరభద్రరావు మాట్లాడుతూ జూనియర్ కళాశాల విద్యార్థులకు అడగ్గానే పెద్ద మనసు చేసుకుని ఇంత పెద్ద మొత్తంలో క్రీడా సామాగ్రితోపాటు వాటర్ డిస్పెన్సర్, రిఫ్రిజిరేటర్ ను అందించడం చాలా సంతోషకరమన్నారు. అనంతరం నేస్తం వెల్ఫేర్ సోసైటీ అధ్యక్షుడు నాగార్జునను, సభ్యులు పెండ్ర అంజయ్య, జ్యోతుల శివ, ఆడేపు శివను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో "నేస్తం వెల్ఫేర్ సోసైటీ" టీం సభ్యులు.. గోపే మదు, కొండా విజయ్, మాగి మహేష్, కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రరావు, వైస్ ప్రిన్సిపాల్ రమ్యకృష్ణ, సోమలింగం, అధ్యాపక బృందం పాల్గొన్నారు.









# మిర్చి రైతులను ఆదుకోవాలి

**కొనిజర్ల, జనవరి 31 , మహా:** మిర్చి పంట పండించిన రైతులు మార్కెట్ లో ధర తగ్గడం వల్ల నష్టపోకుండా తమ పంటలకు గిట్టుబాటు ధర పొందాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కొనిజర్లలో జరిగిన రైతు సంఘం సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ మాట్లాడుతూ, మిర్చి ధర పడిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు.వారిద్దరూ మాట్లాడుతూ, అనేక కష్టనష్టాలను ఎదుర్కొని రైతులు భారీ పెట్టుబడితో మిర్చి పంటలు పండించారని, కానీ పంటలు మార్కెట్లో అమ్మకానికి వచ్చిన సమయంలో ధరలు దారుణంగా పడిపోవడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. వారు ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని, మిర్చి కింటాకు 22000 చొప్పున ధరను ప్రభుత్వాలు నిర్ణయించాలని కోరారు."రైతులు గిట్టుబాటు ధర లేకపోవడం, పంటలు చేతిలోకి వచ్చేసరికి ధరలు దిగజారటం ప్రభుత్వ నిర్లక్ష్యమై, దీనిని మరింత పెరిగే పరిస్థితిని మేము ఊరుకోనంలేదు," అని వారు తెలిపారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు స్వర్ణ రమేషు, వెంపటి పరశురాములు, మాచర్ల నాగభూషణం, తోటపల్లి సీతారాములు, యాస వెంకటేశ్వర్లు, దడిపినేని వెంకటేశ్వర్లు, పాపగంటి సుదర్శన్, బండారు వెంకన్న, చింతల ఆది రెడ్డి, డేరంగుల లక్ష్మయ్య, కొమ్మినేని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యసభ ఛైర్మన్ ధనఖర్‌ను కలిసిన ఎంపీ వద్దిరాజు

## రాష్ట్రపతి ప్రసంగంతో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ఆరంభం

**ఖమ్మం, జనవరి 31, మహా:** పార్లమెంటులో బడ్జెట్ సమావేశాల ప్రారంభ సందర్భంగా రాజ్యసభ సభ్యులు జగదీప్ ధనఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, కే.ఆర్. సురేష్ రెడ్డి, దీవకొండ దామోదర్ రావు, డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి తదిత రులు పాల్గొన్నారు. శుక్రవారం పార్లమెంట్ ఉభయ సభల సమావేశం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో ప్రారంభమైంది. రాష్ట్రపతి తన ప్రసంగంలో కేంద్ర ప్రభుత్వ విధానాలను, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అమలవనున్న ప్రధాన ప్రణాళికలను వివరించారు. రాష్ట్రపతి ప్రసంగం అనం తర ం ఎంపీలు రాజ్యసభ ఛైర్మన్, ఉప రాష్ట్రప ్తి జగదీప్ ధనఖర్‌ను కలిసి ముచ్చ టించారు. ఈ సందర్భంగా బడ్జెట్ సమావేశా ల్లో ప్రాధాన్యత పొందాల్సిన అంశాలపై సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వివిధ రాష్ట్రాలకు సంబంధించిన అభివృద్ధి ప్రణాళికలు, నిధుల కేటాయింపులపై చర్చ జరిగింది. పార్లమెం టరీ విధానాల పరంగా మెరుగైన పని తీరును కొనసాగించేందుకు అవసరమైన చర్యలపై కూడా అభిప్రాయాలు మార్పిడ య్యాయి. రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధనఖర్ పార్లమెంటరీ కార్యకలాపాల ప్రాధాన్యతను ఈ సందర్భంగా వివరించా రు. సభ్యులు చర్చలను గౌరవ ప్రదంగా నిర్వహించాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని సూచించారు. పార్లమెంటరీ చర్చలు గుణా త్మకంగా సాగాలంటే సభ్యుల సమ ర్థమైన పాలుపంచుకోవడం అవసరమని ఆయన పేర్కొన్నారు. ఎంపీలు రాజ్యసభ ఛైర్మన్‌ను కలవడం, పార్లమెంటరీ అంశాలపై సంప్ర ్దింపులు జరిపిన విషయం ప్రాముఖ్యత సంతరించుకుంది. దేశ రాజకీయ పరిణామాలు, అభివృద్ధి ప్రణాళికల దృష్ట్యా ఈ సమావేశం ప్రత్యేకమైనదిగా నిలిచింది.



## పంట పొలాలను కాలుష్యం నుంచి కాపాడాలి

**నేలకొండపల్లి, జనవరి 31 మహా:** మండలం లోని అప్పలనరసింహాపురం లో ఫ్యాక్టరీ వలన దెబ్బతింటున్న పంట పొలాలను బీజేపీ ప్రతినిధి బృందం శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడారు.. స్థానిక ఫ్యాక్టరీ వలన చుట్టు ప్రక్కల పంట పొలాలు దెబ్బతింటున్నాయని ఆరోపించారు. ఫ్యాక్టరీ వలన ఏర్పడే పొల్యూషన్ వలన పంటలతో పాటు, పశువులు అనారోగ్యం పాలవుతువున్నాయని అన్నారు. కాలుష్యం వలన క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. గ్రామంలో ప్రత్యేక వైద్య శిభిరాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, కళ్యాణం నాగేశ్వరరావు. మల్లేబోయిన గోవిందరావు, సూరేపల్లి జ్ఞానరత్నం, కొండా హర్ష, మూడు –రమేష్ , స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

**కూసుమంచి జనవరి 31 మహా:** ఆర్యవైశ్యుల కుల దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా శ్రీశ్రీశ్రీ గణపేశ్వరాలయం నందు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పంచామృతాలు అభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



అనంతరం వాసవి క్లబ్ కమిటీ సభ్యుల చేతుల మీదుగా వాసవి మాత అమ్మవారి ఫోటోకు పంచామృతాభిషేకాలు ఘనంగా చేశారు. ఆర్యవైశ్య పెద్దలు మాట్లాడుతూ.. ప్రజలను చల్లగా చూడాలని వాసవి అమ్మవారిని ప్రార్థించామని తెలిపారు. వాసవి మాతను కొలిస్తే సుఖ శాంతులు, ఐశ్వర్యం నిండుగా లభిస్తాయని వారు వివరించారు. అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు రేపాల శ్యామ్ సుందర్, గరిణె నాగేశ్వరరావు, అర్వపల్లి రామకృష్ణ, కొత్తూరు కిషోర్, బౌరిశెట్టి పూర్ణచంద్రరావు, గుడిపాటి రామ్మూర్తి, ఓలేటి కోటేశ్వరరావు, కొంకిమళ్ళ రాజశేఖర్, తప్పీ వెంకటేశ్వర్లు, దేవరశెట్టి నరసింహారావు, శ్రీరంగం సంగయ్య పాల్గొన్నారు.

## కూసుమంచి మండలం పాస్టర్స్ కమిటీ ఎన్నిక..

**పాలేరు, జనవరి 31,మహా:** పాలేరు నియోజవర్గం, కూసుమంచి మండలంలోని పాస్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని గట్టుసింగారం గ్రామంలో రాజకుమార్ చర్చిలో కూసుమంచి మండలం లోని పాస్టర్స్ అసోసియేషన్ కమిటీ సమావేశం



జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా ఎస్ యోహాన్ (నాయకున్ గూడెం), వైస్ ప్రెసిడెంట్ గా పి.రాజ్ కుమార్ (గట్టుసింగారం), సెక్రెటరీ గా ఐ.జాన్ వెస్లీ (ఈశ్వరమాదారం), జాయింట్ సెక్రెటరీగా బి.సక్రునాయక్ (గట్టుసింగారం), ట్రెజరర్ గా టి.రిలీజన్ (చౌటపల్లి), ప్రచార కార్యదర్శిగా ఎస్. జాన్సన్ (జీళ్ళచెరువు), గౌరవ సలహాదారులుగా మార్క్ (పెరికసింగారం), గౌరవ అధ్యక్షులుగా గాబ్రియేలు(రాజుపేట), సభ్యులుగా లస్కర్ నాయక్ (తాళ్లగడ్డతండా), యాకోబు (భగత్ వీడ్ తండా), అడ్వైజర్ కమిటీ బాధ్యులుగా ఎం క్రీస్తుదాసు (జీళ్ళచెరువు), జి.లూకరాజు (నేలపట్ల), ఎం.ఆశీర్వాదం (కూసుమంచి), కే విజయ్ కుమార్ (చేగోమ్మ) ఎస్ ఇశ్రాయిల్ (చింతలతండా) వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో క్రైస్తవ మతాన్ని,మతస్థులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామి నిచ్చారు.

## వ్యాపారంలో చక్కగా రాణించాలి: దయాకర్ రెడ్డి

**పాలేరు జనవరి 31, మహా:** వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు అందించి మంచి పేరుప్రఖ్యాతులు పొందాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకుడు తుంబూరి దయాకర్ రెడ్డి అన్నారు, శుక్రవారం పాలేరులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వరమహాలక్ష్మి ఎంటర్ ప్రైజెస్ పెయింట్ షాపును ఆయన ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన షాపు యజమాని మండవ నవీన్ గౌడ్ ను అభినందించారు. మంచి నాణ్యమైన



రంగులు, ఇతర వస్తువులు మంచి మన్నిక గలవాటిని విక్రయించి వ్యాపార రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. వ్యాపారంపై ఎక్కువ శ్రద్ధపెట్టి దినదినం ముందుకు సాగాలని దీవించారు. అనంతరం షాపు యజమాని నవీన్ గౌడ్ మాట్లాడుతూ తమ వ్యాపారసముదాయాన్ని ప్రారంభించినందుకు తుంబూరి. దయాకర్ రెడ్డికి నవీన్ గౌడ్ కుటుంబసభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం తుంబూరి. దయాకర్ రెడ్డినవీన్ గౌడ్ ను కౌంటర్ నందు ఏర్పాటు చేసిన చైర్ లో కూర్చోబెట్టి కొన్ని వస్తువులు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి భీమ్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి,సీడీసీ చైర్మన్ యర్రబోలు సూర్యనారాయణ రెడ్డి,మాజీ చైర్మన్ జూకూరి గోపాలరావు, జిల్లా నాయకులు హాఫీజుద్దీన్, బజ్జూరి రాంరెడ్డి, బజ్జురి వెంకటరెడ్డి, కంచర్ల వీరారెడ్డి, లింగారెడ్డి, కంచర్ల జీవన్ రెడ్డి,కంచర్ల పవన్ రెడ్డి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు కంచర్ల సుధీర్ రెడ్డి, బొంగ నాయక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండ శ్రీనివాసరావు, మండల యూత్ అధ్యక్షులు భయ్యా. వినయ్ కుమార్, మండల నాయకులు కంచర్ల ప్రదీప్ రెడ్డి, చాట్ల పరశురాం, బానోత్ రవికుమార్, శేఖర్ రెడ్డి, భీష్మ చారి, వీరన్న, జాంగిర్, కార్యకర్తలు, అభిమానులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి

**పట్టణ ప్రజలందరూ సహకరించాలి... మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య**

**ఖమ్మం, జనవరి 31, మహా.:** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ వసూలు చేయడం కోసం ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించారు. ఈ డ్రైవ్ లో భాగంగా మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య పట్టణ ప్రజలకు ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్, పంపు పన్ను చెల్లించడం గురించి అవగాహన కల్పిస్తూ, తదనంతర చర్యలు చేపట్టారు. ఈ ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించి, మున్సిపల్ కమిషనర్ గ చెబుతూ, "పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారం అత్యంత అవసరం. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పన్ను, ట్రేడ్ లైసెన్స్, పంపు పన్నులు సమయానికి చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నాను" అని అన్నారు. ఈ సందర్భంగా, ఇంటి పన్నులు , ట్రేడ్ లైసెన్స్ వసూలు కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందాలు, కమాన్ బజార్, కస్బా బజార్ ప్రాంతాల్లో వ్యాపారాల యజమానులను కలుసుకుని వారికి వివరణ ఇచ్చి, పన్నులు వెంటనే చెల్లించడానికి ప్రేరేపించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో పాల్గొన్న బిల్ కలెక్టర్ టీ షర్ట్ మరియు టోపీ ధరించి, ప్రజలతో నేరుగా మాట్లాడి, వసూలు చేయాల్సిన పన్నుల వివరాలను అందించారు. సర్వసాధారణంగా, పట్టణ వ్యాపారాలు మరియు నివాసాలు వాడి పోతున్న విధంగా, అధికారులు రెండు బృందాలుగా విడిపోయి, పన్నులు సమయానికి చెల్లించే ప్రేరణ ఇచ్చారు. ఈ ప్రత్యేక డ్రైవ్ ద్వారా 3 లక్షల రూపాయల వరకు పన్నులు వసూలు చేయడంలో అధికారులు విజయం సాధించారు. ఇది ప్రజల నుంచి మంచి స్పందనను పొందింది. పన్నులు చెల్లించడం ద్వారా, పట్టణ అభివృద్ధి గమనించవచ్చు, అని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ప్రస్తుతం, ఖమ్మం పట్టణంలో ఉన్న అన్ని కమర్షియల్, రెసిడెన్షియల్ ప్రాంతాలలో ఈ ప్రత్యేక డ్రైవ్ ద్వారా పన్నులు చెల్లించడానికి మరింత ప్రేరణ కల్పించబడుతోంది. ప్రజలు తమ పన్నులను సమయానికి చెల్లించడం ద్వారా మాత్రమే పట్టణ అభివృద్ధి సాఫల్యం సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రజలపై తమ అభిప్రాయం వ్యక్తం చేస్తూ, "పట్టణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ క్రమంలో చెల్లింపులు పూర్తి చేయడం అత్యంత అవసరం. దీనితో ప్రజలకు, పౌర సేవలకు మరింత మెరుగైన సదుపాయాలు అందించగలుగుతాము" అని తెలిపారు. ఈ డ్రైవ్ ద్వారా, ప్రజలు తప్పనిసరిగా పన్నులు చెల్లించడం ద్వారా నూతన సౌకర్యాలను పొందుతారని అధికారులు ఆశాభావంతో చెప్పారు.



### భవిష్యత్తులో ఇంకా కొనసాగనున్న డ్రైవ్

**ఈ ప్రత్యేక డ్రైవ్ ఇంకా రెండు రోజులు కొనసాగనుంది. గాంధీ చౌక్, బైపాస్ రోడ్డు, గట్టె సెంటర్ ప్రాంతాలలో ఈ డ్రైవ్ కొనసాగించనున్నారు. ఇక్కడ కూడా కమర్షియల్ షాపుల యజమానులను కలుసుకుని, వారి వద్ద లేటెస్ట్ పన్ను బిల్లులు చెల్లించాల్సిన సూచనలు ఇవ్వబడతాయి. "ఈ ప్రత్యేక డ్రైవ్ పట్టణ అభివృద్ధికి అత్యంత అవసరం. ప్రజలందరూ సకాలంలో తమ ఇంటి పన్నులు, పంపు పన్నులు, ట్రేడ్ లైసెన్స్ చెల్లించి, పట్టణ అభివృద్ధికి సహకరించాలని మనవి చేస్తున్నాం" అని మున్సిపల్ కమిషనర్ చెప్పారు.**

## ప్రతి వాహన డ్రైవరు రోడ్డు భద్రత పాటించాలి

**సత్తుపల్లి, జనవరి 31: మహా:** రోడ్డు భద్రత అందరి బాధ్యతగా భావించి సమాజంలోని ప్రతి వాహన డ్రైవర్ తమ వంతు బాధ్యతగా ఈ నియమాలు పాటించాలని సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జె.ఎన్ శ్రీనివాస రావు అన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా జనవరి 1 నుంచి 31 వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో సత్తుపల్లిలో జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు జరిగాయి. శనివారం సత్తుపల్లిలో పెద్ద ఎత్తున ముగింపు కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా రవాణా శాఖ ,పోలీస్, ఆర్టీసీ , గంగారం 15వ బెటాలియన్ పోలీసులు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ సదస్సులో పాల్గొన్నారు. రోడ్డు భద్రత నినాదాలతో బస్టాండ్ సెంటర్ నుంచి పాత సెంటర్ వరకు ఈ ర్యాలీ జరిగింది.




బస్టాండ్ సెంటర్లో విద్యార్థులచే రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో ఎం.వి.ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ..రోడ్డు భద్రత నియమాలు అమలు అనేది రవాణా , పోలీస్ శాఖల బాధ్యత మాత్రమే కాదని సమాజంలోని ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. ప్రయాణంలో మనం చేసే తప్పులతో మన జీవితాలు, కుటుంబాలు నష్టపోకూడదని సూచించారు.. సత్తుపల్లి ఎస్సై రఘు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ పట్ల అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు.మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్, కారులో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలని సూచించారు.







# ట్రాక్టర్ బోల్తా

## ఒకరు మృతి...పలువురికి తీవ్ర గాయాలు

## మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు పలువురు నాయకుల సంఘీభావం

**బోనకల్,జనవరి 31,మహా:** కుటుంబ పోషణ కోసం పోరుగు ప్రాంతమైన లింగాల గ్రామానికి మిరప తోట కోసేందుకు కూలీలతో వెళుతున్న ట్రాక్టర్ అదుప్పుతప్పి ప్రమాదానికి గురైన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది.వివరాల్లోకెళ్తే శుక్రవారం బోనకల్ గ్రామానికి చెందిన 22 మంది కూలీలు రోజువారి పనులు నిమిత్తం పక్కనే గల లింగాల గ్రామంలో తోటకోసేందుకు ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో ట్రాక్టర్ లో వెళుతుండగా బోనకల్లోని బీబీసీ కెనాల్ సమీపంలో ట్రాక్టర్ అదుప్పుతప్పి పక్కనే గల చెట్లలోకి దూసుకుపోవటంతో ట్రక్కు బోల్తా పడి ప్రమాదం చోటు చేసుకుంది,ఈ ప్రమాదంలో బోనకల్ గ్రామానికి చెందిన యార్లగడ్డ వరమ్మ (60)అక్కడికక్కడే మృతి చెందగా, మిగతా కూలీలకు తీవ్ర గాయాలు అవటంతో మెరుగైన వైద్యం కోసం 108 ద్వారా ఖమ్మంలోనీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రమాద సంఘటనను అధికారులు ద్వారా తెలుసుకున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సంఘటనపై దిగ్ర్భాం వ్యక్తం చేశారు క్షతగాత్రులను ఫోన్లో పరామర్శించారు.మృతి చెందిన వరమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.వరమ్మ మృతదేహాన్ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సమస్య చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు,సిపిఎం నాయకులు ఉన్న వెంకటేశ్వరావు, కిలారి సురేష్, దొండపాటి నాగేశ్వరావు లు పరామర్శించారు.ట్రాక్టర్ ప్రమాదంతో బోనకల్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పొట్టకూటి కోసం ఇతర గ్రామాలకు వలస వెళుతున్న కూలీలను తీసుకువెళుతున్న ఆటోలు,ట్రాక్టర్లు సామర్థ్యానికి మించి కూలీలను ఎక్కించటంతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని వీటిపై అధికారులు దృష్టి పెట్టాలని పలువురు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

## అనారోగ్యంతో సబ్బతి మంగాయమ్మ మృతి




**జూలూరుపాడు, జనవరి 31, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు (వెంగన్న పాలెం) గ్రామానికి చెందిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) సబ్బతి విష్ణుమూర్తి , సీనియర్ పాత్రికేయులు సబ్బతి శివమూర్తి మాతృమూర్తి సబ్బతి మంగాయ మ్మ (78) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరా బాద్‌లోని ఓ ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆ మె మృతితో సబ్బతి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. కుటుంబ సభ్యులతో పాటు, బంధువులు, స్నేహితులు, గ్రామస్థులు ఈ వార్తను జీర్ణించుకో లేకపోతున్నారు.

## చిరుమర్రిలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి



**ముదిగొండ జనవరి 31(మహా ):** మండలపరిధిలో చిరుమర్రి గ్రామానికి చెందిన సోమగాని సత్యం, సామినేని నాగమణి ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా,ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సిఫారసు మేరకు ప్రభుత్వం సత్యంకు (21,వేలు),నాగమణికు (20,వేలు) చెక్కులను మంజూరు చేయగా,ఆచెక్కులను శుక్రవారం సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో బాధితులకు పంపిణీ చేశారు.ఈసందర్భంగా సిపిఐ(ఎం) మధిర డివిజన్ కార్యదర్శి వర్గసభ్యులు కోలేటి ఉపేందర్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యశ్రీ పథకంలో వైద్యం చేయించుకోవాలన్నారు. ఆరోగ్యశ్రీ పథకం వర్తించని వారు,అనారోగ్య బాధితులు సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకొని వినియోగించుకోవచ్చున్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ,ఐద్వా మండల కార్యదర్శి కోలేటి అరుణ,సిపిఐ(ఎం) గ్రామశాఖ కార్యదర్శి గండు ఉపేందర్,నాయకులు బండి శేఖర్,గాలి శ్రీను, చావగాని మాధవరావు,కత్రం గురవయ్య, సోమగాని లక్ష్మణ్,మల్లెల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నాయబ్ తహశీల్దారుగా ఉపేందర్ బాధ్యతలు



**ముదిగొండ జనవరి 31(మహా ):** మండల కేంద్రమైన ముది గొండ తహశీల్దార్ కార్యాల యంలో నాయబ్ తాహశీసి ల్దారుగా ఉసికల ఉపేందర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరిం చారు. తాహశీల్దార్ సునీత ఎలిజిబెత్ ను కలిసి జాయినింగ్ రిపోర్టు అందజేసి ఆయన బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ డీటీ పోస్టు సుమారు 8 నెలలుగా ఖాళీగా ఉండటంతో ఖమ్మంలో స్పోర్ట్స్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఉపేందర్ బదిలీపై ముదిగొండకు వచ్చారు.ముదిగొండ గ్రామానికి చెందిన ఉపేందర్ డిప్యూటీ తహశీల్దారుగా సొంత మండలానికి రావడం విశేషం.దీంతో డిటి ఉపేందర్ ను రెవెన్యూ సిబ్బందితోపాటు,మండలంలో పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఫిబ్రవరి 2 న తెలంగాణ జన సమితి మూడవ ప్లీనరీ



**బోనకల్,జనవరి 31, మహా:** తెలంగాణ జన సమితి ఖమ్మం జిల్లా ప్లీనరీను జయప్రదం చేయాలని మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు మాట్లాడుతూ తెలంగాణ ఆకాంక్షల కోసం ఏర్పడిన తెలంగాణ జన సమితి మూడో ప్లీనరీని ఖమ్మం నగరంలోని అంబేద్కర్ భవన్లో ఫిబ్రవరి 2న ఆదివారం నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ కోదండరాం హాజరు కానున్నారని,ఈ ప్లీనరీలో జిల్లాలో తెలంగాణ ఉద్యమకారులు ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలపై పోరాడేందుకు తీర్మానాలు చేయబడతాయనీ, అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ప్లీనరీని జయప్రదం చేయాలని వారు కోరారు.ఎన్నో ఏండ్లుగా మండల ప్రజలు ఎదురుచూస్తున్న శాతవాహన ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ ను బోనకల్ స్టేషన్ నందు ఆపేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.అనంతరం తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయాలనీ అలాగే 250 గజాల స్థలాన్ని కేటాయించి, ఉదమకారులకు పెన్షన్ అమలు అయ్యే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని బోనకల్ తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి ఖమ్మం జిల్లా కన్వీనర్, వి.బాబు, జిల్లా ప్రదాన కార్యదర్శి ఎస్ కే సర్దార్,నాగేందర్రావు,ఎల్ నరసింహారావు ఎల్ నరసింహారావు వి మోహన్ ఉద్యమకారులు గిద్దగిరి సత్యనారాయణ గిడుగు వెంకటేశ్వర్లు ఆర్ వెంకటేశ్వర్లు బీరెల్లి వాసు బీరెల్లి కృష్ణ తాళ్లూరి శ్రీనివాసరావు గూడ పాండురంగ శాస్త్రి పుల్లఖండం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..

## ఫిబ్రవరి 2 న తెలంగాణ జన సమితి మూడవ ప్లీనరీ



**బోనకల్,జనవరి 31, మహా:** తెలంగాణ జన సమితి ఖమ్మం జిల్లా ప్లీనరీను జయప్రదం చేయాలని మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు మాట్లాడుతూ తెలంగాణ ఆకాంక్షల కోసం ఏర్పడిన తెలంగాణ జన సమితి మూడో ప్లీనరీని ఖమ్మం నగరంలోని అంబేద్కర్ భవన్లో ఫిబ్రవరి 2న ఆదివారం నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ కోదండరాం హాజరు కానున్నారని,ఈ ప్లీనరీలో జిల్లాలో తెలంగాణ ఉద్యమకారులు ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలపై పోరాడేందుకు తీర్మానాలు చేయబడతాయనీ, అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ప్లీనరీని జయప్రదం చేయాలని వారు కోరారు. తెలంగాణ జన సమితి ఖమ్మం జిల్లా కన్వీనర్, వి.బాబు, జిల్లా ప్రదాన కార్యదర్శి ఎస్ కే సర్దార్,నాగేందర్రావు,ఎల్ నరసింహారావు ఎల్ నరసింహారావు వి మోహన్ ఉద్యమకారులు గిద్దగిరి సత్యనారాయణ గిడుగు వెంకటేశ్వర్లు ఆర్ వెంకటేశ్వర్లు బీరెల్లి వాసు బీరెల్లి కృష్ణ శ్రీనివాసరావు గూడ పాండురంగ శాస్త్రి పుల్లఖండం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు..

# ఖమ్మం కమిషనరా.. మజాకా



ఖమ్మం, జనవరి 31, మహా: ఖమ్మం నగరపాలక సంస్థలో పనితీరు మెరుగుపరిచేందుకు కమిషనర్ కఠిన చర్యలు తీసుకున్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన కొంతమంది ఉద్యోగులను తొలగించడంతో పాటు, మరికొందరికి మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య వార్నింగ్ ఇచ్చారు. కొన్ని కీలక మార్పులు కూడా చేపట్టారు.

## విధుల్లో నిర్లక్ష్యం ఉద్యోగాల నుంచి తొలగింపు

నాలుగో డివిజన్‌లో పనిచేస్తున్న వి. నాగుబాయి విధులకు సరిగ్గా హాజరుకావడం లేదని ఆమెను తొలగించారు. ఈ విషయాన్ని మహాత్మా గాంధీ టౌన్ ఫెడరేషన్‌కు తెలియజేశారు. ఆమె స్థానంలో ఆరవ డివిజన్ సానిటరీ జవాన్‌ను నియమించారు.ఇంజినీరింగ్ విభాగంలో పనిచేస్తున్న పవన్, శ్రీనివాస్, శ్రీకాంత్ లను వారి విధుల నుంచి తప్పించి, వాటర్ ట్యాక్స్ వసూలు చేసే బాధ్యతలను ఆర్ ఓ కి అప్పగించారు. ఇప్పటి వరకు వీరు ఎలాంటి బిల్లులు వసూలు చేయకపోవడంతో, సంబంధిత అధికారి ఏఈకి నోటీసు ఇచ్చారు. మూడు రోజుల్లోపు బిల్లుల వసూలు జరగకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వీధిదీపాల పనుల్లో నిర్లక్ష్యం చర్యలు

ఎలక్ట్రికల్ విభాగంలో పనిచేస్తున్న కరుణాకర్ వీధిదీపాలను మార్చడంలో నిర్లక్ష్యం వహించడం, కొత్త వార్డు అధికారికి పనులను అప్పగించకపోవడంతో నోటీసు జారీ చేశారు.

## ఖమ్మం మున్సిపల్ నర్సరీ మొక్కల పెంపకానికి ముందడుగు

నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నర్సరీ ఏర్పాటైంది. మొక్కలను హెచ్ఎండీఏ ద్వారా ఉచితంగా తెప్పించారు. ఇకపై బయట నుంచి మొక్కలు కొనాల్సిన అవసరం ఉండదు. ఎమ్మెల్సీ ఎన్నికల నియమాలు అమలులో ఉండటంతో ఎలాంటి ప్రారంభోత్సవం లేకుండానే నర్సరీ పనులు ప్రారంభించారు. రాబోయే వానాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మొక్కల పెంపకానికి అవసరమైన ఏర్పాట్లు చేశారు.

## ఆఫీసు నిర్వహణలో లోపాలు కాంట్రాక్టుల రద్దు

ఆఫీసు వాహనాల ఖర్చు నమోదు సరిగ్గా లేకపోవడంతో సంబంధిత బిల్లులను తిరస్కరించారు. అలాగే ఆఫీసు నిర్వహణలో సమస్యలు, ఉద్యోగ నియమ నిబంధనల ఉల్లంఘన కారణంగా ప్రస్తుత కాంట్రాక్టును రద్దు చేసి, కొత్త టెండర్ ప్రకటించాలని ఆదేశాలు ఇచ్చారు. నగరపాలక సంస్థలో నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. ప్రతి ఉద్యోగి బాధ్యతగా పనిచేయాలని, లేకుంటే మరింత కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు.

